కథ

# అపూర్వరాగం

అన్నంరాజు వేణుగోపాల శ్రీనివాసమూర్తి

మృదువైన శీతల సమీరం మనసుకి, శరీరానికీ హాయి గొలుపుతోంది. ప్రాతః సంధ్యా సోయగం కనువిందు చేస్తోంది. వళ్ళు విరుచుకుని ఆవలిస్తూ వరండాలోంచి తోటలోకి వచ్చి పూలమొక్కల అందాలని వీక్షిస్తూ పచార్లు చేయసాగాడు అరవింద్. ఆ తీయని సమయంలో అతని ఆలోచనల్లో అపూర్వ మెదిలి, అధరంపై చిరునవ్వు మొలిచింది. ఆ ఆశ, ఆరాటం, తహతహ, అరమరికలు లేకుండా సంభాషించే ఆ సంవిధానం మళ్ళీ మళ్ళీ చూడాలనిపించే కలువపూవుల్లాంటి కన్నుదోయి... ఓహ్... ఎంతందంగా వుంటుందపూర్వ!

"ఏవిటయ్యా... ఎన్నాళ్ళు తిప్పుకుంటావ్ నీ వెంట ఇలా చూసినవాళ్ళు నవ్వుకుంటున్నారు. తెలిసిన వాళ్ళైతే పెళ్ళెప్పుడని కూడా అడుగుతున్నారు" ఆమధ్య బీచ్‌కెళ్ళినప్పుడు అపూర్వ చిరు అలకను ప్రదర్శిస్తూ అంది.

"నాకంటే పెద్దవాడు రెండో అన్నయ్యకు చెయ్యకుండా నాకెలా చేస్తారోయ్. ఇప్పుడిప్పుడే వాడికి సంబంధాలు చూస్తున్నారు" అన్నాడు తను.

"నాకూ చూస్తున్నారు. ఇప్పటికి మూడు సంబంధాలకి ఏదో వంకతో నచ్చలేదని చెప్పేశాను. అమ్మా నాన్నా ఎంత మండిపడుతున్నారో తెలుసా? ఒక్కసారి ఇంటికి వచ్చి వాళ్ళతో మాట్లాడరాదూ. నిశ్చితంగా వుంటారు" అందామె.

"ఏం ఉద్యోగం వెలగబెడుతున్నావంటే ఏం చెప్పను, తాత ముత్తాతలు సంపాదించి పెట్టిన ఆస్తి కట్టుకుపోయేంత వుంది. కూర్చుని తిన్నా నాలుగు తరాల పాటు ఢోకాలేదని చెప్పడం అభిమానంగల మగాడికి అవమానం. దేనికైనా టైమ్ రావాలి. కొంత కాలం వెయిట్ చేయక తప్పదు. మా అన్నయ్యకి పెళ్లి కావాలి. నేనేదైనా జాబ్ చూసుకోవాలి. అప్పుడే మన పెళ్లి విషయం మీ వాళ్ళతో మాట్లాడతాను. లేదంటావా, నువ్వు మరో వ్యక్తిని..."


"షటప్" అంటూ అతని నోటిమీద చేయి వేసింది అపూర్వ.

ఆ చేతినలాగే లాగి ఆమెను తన గాఢ పరిష్వంగంలో బంధించాడు అరవింద్. సిగ్గుల మొగ్గైంది అపూర్వ.

హద్దు దాటిపోతూన్న అతన్ని కంట్రోల్‌లో వుంచుతూ అంది-"ఉద్యోగం రావాలన్నావుగా. అంతదాకా నువ్వక్కడ, నేనిక్కడ" అంటూ దూరంగా వెళ్ళి, అంతలోనే మళ్లీ దగ్గరగా వచ్చి "తొందరగా ఏదో ఒక ఉద్యోగం చూసుకుంటావు కదూ?" అంది గోముగా.

"ఊ... అలాగే" అన్నాడు బుద్ధిగా, సంబరంగా.

"థాంక్యూ" అని అతని చెక్కిలిని సుతారంగా చుంబించి, "ఇక వెళదాం" అంటూ అతని చేయిపట్టుకుని లేపింది అపూర్వ.



ఆ అందమైన సంఘటన జ్ఞాపకం చేసుకుంటూంటే అరవింద్‌లో అంబరమంత ఆనందం!

"అరవింద్! త్వరగా వచ్చి స్నానం చేయి నాయనా. అందరితోపాటు బ్రేక్‌ఫాస్ట్ చేద్దువుగానీ. మళ్లీ మేం వెడితే ఒక్కడివే కూర్చుని తినాల్సి వుంటుంది" అంటూ పిలుస్తూన్న తల్లివంక ఆశ్చర్యంగా చూశాడు అరవింద్.

"ఎక్కడికి మమ్మీ ప్రయాణం. నేను రాకూడదా?"

"రావచ్చు. నీకిష్టం వుండదుగా అని ముందుగా చెప్పలేదు. అన్నయ్య పెళ్ళిచూపులకి వెడుతున్నాం. వస్తావా?" అంది ఇందిర.

"ఓ! పెళ్ళిచూపులకా వెళ్ళిరండి" అంటూ బాత్‌రూమ్ వైపు దారితీశాడు అరవింద్.

పెరట్లో తల తుడుచుకుంటూ కనిపించిన అన్నయ్య రాధాకృష్ణని చూసి చిరునవ్వుతో "విష్ యూ బెస్టాఫ్ లక్ అన్నయ్యా!" అన్నాడు.

తల పంకించి నవ్వుకుంటూ హాల్లోకి వచ్చాడు రాధాకృష్ణ.

రాధాకృష్ణ ఆరడుగుల అందగాడు. మంచి సరదా మనిషి. ఐ.టి.సి.లో టెక్నికల్ సూపరింటెండెంట్‌గా చేస్తున్నాడు. చదువుకునే రోజుల్లో ప్రేమించి పెళ్లిచేసుకోవాలని కలలు కనేవాడు. కాని ప్రేమించడానికి అతని భావుకతకు తగిన అందాల భామ కనిపించలేదు. కాబోలు చక్కగా చదువు పూర్తి చేసుకుని మంచి ఉద్యోగంలో సెటిలయ్యాడు. బంధువర్గంలో పిల్లనిస్తామని వచ్చిన వాళ్ళందరినీ వివాహ విషయంలో అతని నిర్దిష్టమైన అభిప్రాయాలు విస్మితుల్ని చేశాయి!

"మీ అమ్మాయిని చేసుకోవాలంటే, ఆ అమ్మాయేమిటో నాకు తెలియాలిగా. అందుకని నేను చెప్పేదేమిటంటే, ఆ పిల్లని మీకభ్యంతరం లేకపోతే కొన్నాళ్ళు మా ఇంట్లో వుంచండి. కావాలంటే మీరూ ఉండొచ్చు ఆమెతోపాటు. ఓ రెండు మూడు నెలలపాటు మేం కలిసి తిరుగుతాం. మాట్లాడుకుంటాం ఫ్రీగా. అప్పుడు ఒకరంటే ఒకరికి మంచి అవగాహన ఏర్పడుతుంది. అభిప్రాయాలు కలిస్తే ప్రేమ, పెళ్ళి. లేదంటారా ఎవరి దోవన వాళ్ళు!" రాధాకృష్ణ మాటలు పూర్తికాకుండానే వాళ్ళు "చాలు నాయనా చాలు. ఇంతోటి సంబంధం మాకు దొరక్కపోదు. వెర్రివేయి విధాలంటారు. నీకు నచ్చిన పిల్లను చూసి తీరిగ్గా ప్రేమించి. పెళ్ళి చేసుకో నాలుగక్షింతలు వేసి ఆశీర్వదిస్తాం. వస్తాం" అని వెళ్ళేవాళ్ళు!

